జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | ఆదివారం 30 మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 205 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఎత్తిన పసుపు జెండా దించని

# సైన్యమే మన బలం!

- కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా
- పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది మా విధానం
- పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
- సంక్షేమ సారధి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
- టిడిపి ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**ప్రజాజ్యోతి అమరావతి:**

పసుపు జెండా మనకు ఎమోషన్%ౌ%43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు - మిగతా3లో



## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు

- ప్రధానికి రాహుల్ లేఖ
- పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదు
- ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు



## టీడీపీలో వారికి సముచిత స్థానం..

- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
- కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలి
- దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ
- తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానం

**ప్రజాజ్యోతి ఢిల్లీ:**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం - మిగతా3లో

పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు

ఉగాది శుభాకాంక్షలు



**సెలవు**

ఉగాది సందర్భంగా కార్యాలయానికి ఆదివారం సెలవు.
కావున సోమవారం పత్రిక వెలువడదు.
పునర్దర్శనం మంగళవారం.

## భారీ ఎన్‌కౌంటర్..

- 20 మంది మావోయిస్టుల మృతి
- గోగుండ అటవీ ప్రాంతంలో కూంబింగ్
- కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం
- ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనం
- కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం



## 'స్థానిక 'సంస్థల ఎన్నికల్లో అక్రమాలపై ఈసీ మౌనం ఎందుకు?'




- ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని
- వీడియోల రూపంలో సాక్ష్యాలు ఉన్నా ఈసీ ఎందుకు మౌనం పాటిస్తుందని
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు వంతపాడిన అధికారులపై కఠిన చర్యలకు తాము డిమాండ్ చేస్తున్నా
- వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున

**ప్రజాజ్యోతితాడేపల్లి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. వీడియోల రూపంలో సాక్ష్యాలు ఉన్నా ఈసీ ఎందుకు మౌనం పాటిస్తుందని ప్రశ్నించారు మేరుగ. ఈరోజు(శనివారం) తాడేపల్లి వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మేరుగ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు వంతపాడిన అధికారులపై - మిగతా3లో



# 284 మంది భారతీయుల దగ్గరే రూ. 98 లక్షల కోట్లు

**ముంబై :** దేశంలోనే అత్యంత ధనవంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ బాస్ ముకేశ్ అంబానీ.. ప్రపంచంలోని టాప్-10 కుబేరుల జాబితాలో ఈసారి స్థానం కోల్పోయారు. ఏడాది వ్యవధిలోనే ఆయన సంపద విలువ 13 శాతం తగ్గి రూ. 8.6 లక్షల కోట్లకు పరిమితమైంది. అయినప్పటికీ.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. మరోవైపు అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ.. ప్రపంచంలోనే గతేడాది అత్యధికంగా సంపద పెంచుకున్న వ్యక్తిగా నిలిచారు. ఆయన సంపద రూ. 1 లక్ష కోట్ల మేర పెరిగి రూ. 8.4 లక్షల కోట్లకు చేరుకుంది. హురూన్ విడుదల చేసిన 2025 గ్లోబల్ రిచ్ లిస్ట్ ఈ వివరాలను వెల్లడించింది. కనీసం రూ. 8500 కోట్ల సంపద (1 బిలియన్ డాలర్) ఉన్న వారితో హురూన్ లిస్ట్ విడుదల చేసింది.భారత జీడీపీ రూ. 350 లక్షల కోట్లలో, కుబేరుల సంపద దాదాపు మూడో వంతు ఉన్నట్లు హురూన్ పేర్కొంది.రిలయన్స్ గ్రూప్‌లోని ఇంధనం, రిటైల్ వ్యాపారాలలో వృద్ధి మందగించడం సహా అమ్మకాలు తగ్గడం, రుణ భారం పెరగడం వంటి కారణాలతో.. ముకేశ్ అంబానీ సంపద 13 శాతం తగ్గింది. 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ షేర్లు భారీగా పడిపోయాయి. తర్వాత గత ఏడాది కాలంలో వాటి విలువ తిరిగి పెరగడంతో అదానీ సంపద గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలోనే 13 శాతం పెరిగింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ (రూ. 3.5 లక్షల కోట్లు) దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా నిలిచారు. ఆమెకు తండ్రి శివనాడార్ నుంచి హెచ్‌సీఎల్‌లో 47 శాతం వాటా బదిలీ కావడం ఇందుకు కారణం. ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. మహిళా కుబేరుల్లో ఆమె 5వ స్థానంలో నిలిచారు.సగటు సంపదలో భారత్.. చైనాను మించిపోయింది. భారత కుబేరుడి సగటు సంపద రూ. 34,514 కోట్లు కాగా.. చైనాలో ఇది రూ. 29,027 కోట్లుగా ఉంది. ఇది భారత్‌లోని కుబేరుల సంపద పెరుగుతున్నట్టు సూచిస్తోంది.ఇక నగరాల పరంగా చూస్తే.. ముంబైలో కుబేరుల సంఖ్య 90కు చేరింది, గత ఏడాదితో పోల్చితే 11 మంది పెరిగారు. అయితే, ఆసియాలో 'కుబేరుల రాజధాని' హోదా ముంబై కోల్పోయి, షాంఘై దక్కించుకుంది.



రంగాల పరంగా చూసినట్లయితే.. ఆరోగ్య సంరక్షణ రంగంలో 53 మంది కుబేరులు ఉన్నారు. 35 మంది కన్జ్యూమర్ గూడ్స్, 32 మంది ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన వారు.

భారత కుబేరుల సగటు వయస్సు 68 ఏళ్లుగా ఉంది. అంతర్జాతీయ కుబేరుల సగటు వయసు కంటే ఇది 2 సంవత్సరాలు ఎక్కువ. 34 ఏళ్ల శశాంక్ కుమార్, హర్షిల్ మాథుర్ పిన్న వయస్కులైన కుబేరులుగా నిలిచారు. ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ (ట్విట్టర్) సంస్థల అధినేత ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో నిలిచారు. మస్క్ సంపద 82 శాతం (182 బిలియన్ డాలర్లు) పెరిగి 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది.2025 హురూన్ రిచ్ లిస్టులో తెలుగు వ్యాపారవేత్తలు వారి కుటుంబాల గురించి తెలుసుకుందాం. దివీస్ లేబోరేటరీస్.. దివి మురళి 260వ ర్యాంకులో నిలిచారు. సంపద 10 బిలియన్ డాలర్లుగా ఉంది. ఎంఈఐఎల్‌కు చెందిన పి. పిచ్చిరెడ్డి సంపద 5.8 బిలియన్ డాలర్లుగా ఉంది. 600 వ ర్యాంకులో నిలిచారు. ఓఇఎల కే చెందిన పి.వి. కృష్ణారెడ్డి సంపద 5.6 బిలియన్ డాలర్లుగా ఉంది. అపోలో హాస్పిటల్స్ ప్రతాప్ సి.రెడ్డి సంపద 3.3 బి.డాలర్లు. మరో 14 మంది కూడా ఒక బిలియన్ డాలర్లకుపైగా సంపద కలిగి ఉన్నారు.

## అవినీతి ఆరోపణల కేసు.. 16 ఏళ్ల నిరీక్షణ..

# నిర్దోషిగా హైకోర్టు మాజీ జడ్జి

**చండీగఢ్:** అదొక పదహారేళ్ల క్రితం కేసు.. అందులోనూ హైప్రొఫైల్ కేసు. ఒక జస్టిస్ తనను తాను నిర్దోషిగా నిరూపించుకోవడానికి సుదీర్ఘకాలం వేచి చూసిన కేసు. హర్యానా జడ్జిగా పని చేసిన జస్టిస్ నిర్మలా యాదవ్.. భారీగా అక్రమాలకు పాల్పడ్డారనే కేసు. అయితే ఆ కేసు సుదీర్ఘంగా విచారణ చేసింది సీబీఐ. చివరకు ఆ కేసులో నిర్మలా యాదవ్ ఎటువంటి తప్పుచేయలేదని తేలడంతో ఆమెకు బిగ్ రీలీఫ్ లభించింది. తాజాగా సీబీఐ కోర్టు.. ఆమెను నిర్దోషిగా తేల్చి తీర్పును వెలువరించింది. 2008 జరిగిన ఈ కేసులో తీర్పు తనకు అనుకూలంగా రావడంతో జస్టిస్ నిర్మలా యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. విచారణలో భాగంగా ఈరోజు(శనివారం) సీబీఐ కోర్టుకు హాజరైన ఆమె.. తీర్పు తర్వాత మాట్లాడారు. తనకు న్యాయ వ్యవస్థ మీద నమ్మకం ఉందని, అందుకే ఇంతకాలం ఓపిక పట్టిన దానికి ప్రతిఫలం లభించిందన్నారు.

**ఒక జడ్జికి ఇవ్వబోయి.. మరొక జడ్జికి క్యాష్ డెలివరీ**

ఆ ఇదర్దు జడ్జి పేర్లు ఇంచుమించు ఒకే మాదిరి ఉంటాయి. ఒకరు నిర్మలా యాదవ్ అయితే మరొకకే నిర్మలాజిత్ కౌర్.



అయితే హర్యానా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ సంజీవ్ బన్సాల్ క్లర్క్.. ఓ రూ. 15 లక్షల నగదును ప్యాక్ చేసుకుని నిర్మలా యాదవ్ ఇంటికి వెళ్లినట్లు విచారణలో తేలింది. తాను ఇవ్వాల్సింది జస్టిస్ నిర్మలాజిత్ కౌర్ కని కాకపోతే పొరపాటున జస్టిస్ నిర్మలా యాదవ్ ఇంటికి వెళ్లినట్లు తెలిపాడు ఆ ప్యాక్ తీసుకెళ్లిన అప్పటి క్లర్క్.

**రోజుల వ్యవధిలో ఆమెపై రెండు ఎఫ్ఐఆర్‌లు**

ఈ కేసుకు సంబంధించి 2008, ఆగస్టు 16వ తేదీన ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, ఆ తర్వాత మళ్లీ ఓ కీలక మలుపు తీసుకుంది. అప్పటి యూనియన్ టెర్రిటరీ జనరల్ ఎస్ఎఫ్ రోడ్రిగ్స్ ఆదేశాలతో ఆ కేసును సీబీఐకి బదిలీ చేశారు. దాంతో 12 రోజుల వ్యవధిలో సీబీఐ మరొక ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

**2009 జనవరిలో సీబీఐ విచారణ ప్రారంభం**

జస్టిస్ నిర్మలా యాదవ్ పై వచ్చిన అవినీతి ఆరోపణల్లో దర్యాప్తు చేపట్టేందుకు తమకు అనుమతి కావాలంటూ పంజాబ్, హర్యానా హైకోర్టుకు విజ?ప్తి చేసింది సీబీఐ. దీనికి అనుమతి లభించడంతో జస్టిస్ నిర్మలా యాదవ్ పై విచారణ చేపట్టింది సీబీఐ. 2011లో ఆమెపై చార్జిషీట్ నమోదు చేసింది సీబీఐ. దీనిలో భాగంగా మొత్తం 84 మంది సాక్షులను పేర్లను నమోదు చేసింది. ఇందులో 69 మందిని విచారించిన సీబీఐ.. ఈ ఏడాది ఫిబ్రవరిలో 10 మంది సాక్షులను తిరిగి విచారించడానికి హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలోనే 10 మంది కీలక సాక్షులను మళ్లీ విచారించారు. చివరకు ఆ రూ. 15 లక్షల కేసులో జస్టిల్ నిర్మలా యాదవ్ పాత్ర ఏమీ లేదని తేలడంతో ఆమె నిర్దోషిగా నిరూపితమయ్యారు.

# అదృశ్యమవుతున్న బస్టాప్‌లు

సిలికాన్ సిటీ బెంగళూరులో వింత ఘటన జరిగింది. ఎప్పుడూ జనాలతో రద్దీ ఉండే ఓ బస్టాప్ ఉన్నట్టుండి కనిపించకుండా పోయింది. హఠాత్తుగా ఇలాంటి విచిత్రమైన ఘటన జరగడంతో రోజూ అక్కడొచ్చి బస్సెక్కే ప్రయాణీకులు ఆశ్చర్యపోతున్నారు. రోడ్డుపై బస్టాండ్ కనిపించకుండా పోయిందని తెలిసి నోరెళ్లబెడుతున్నారు. ఇందుకు కారణమేంటో తెలియక భయాందోళనలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎందుకంటే కేవలం ఒక్క బస్టాప్ మాత్రమే కాదు. సిటీలో చాలాచోట్ల బస్టాండ్లు ఒకదాని తర్వాత మరొకటి మాయమైపోతున్నాయి మరి.

**బస్టాండ్లనే ఎత్తుకెళ్తున్నారు..**

చాలా ప్రాంతాల్లోలాగే బెంగళూరు కూడా బైక్ దొంగతనాలు, పిక్ పాకెటింగ్, ఇళ్లలో దొంగతనాలు సర్వసాధారణంగా జరుగుతుంటారు. కానీ, ఇప్పుడా జాబితాలోకి బెంగళూరు లోని బస్ స్టాప్ కూడా చేరింది. విచిత్రంగా బస్టాండ్లపై కన్నేసారు బెంగళూరు దొంగలు. కార్పొరేషన్ నిర్మించిన అనేక బస్ షెల్టర్లను ఒకటొకటిగా లేపేస్తున్నారు. నిత్యం జనాలతో నిండి ఉండే ప్రాంతాల్లో ఈ దొంగతనాలు చోటు చేసుకోవడమే అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ వరస బస్టాప్ దొంగతనాలపై కార్పొరేషన్ చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్‌కు, బెంగళూరు నగర పోలీసు కమిషనర్ దయానంద్‌కు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన బస్ షెల్టర్ల విషయమై త్వరగా దర్యాప్తు చేయాలని కోరారు.

**తొలి హైటెక్ బస్ స్టాప్ మాయం..**



విజయనగరంలోని గోవిందరాజనగర్ వార్డులో అనేక బస్ స్టాప్‌లు అదృశ్యమయ్యాయి. లేఅవుట్ లోని 14వ కూడలిలో సర్వజ్ఞ స్కూల్ ముందు ఉండే బస్ షెల్టర్ కూడా మాయమైంది. ఈ బస్ షెల్టర్‌ను ఐదు సంవత్సరాల క్రితం రూ.16 లక్షల రూపాయల ఖర్చు చేసి నిర్మించారు. నగరంలో నిర్మించిన మొట్టమొదటి హైటెక్ బస్ షెల్టర్‌గా కూడా ఇది ప్రసిద్ధి పొందింది. ఈ స్టేషన్ గుండా ప్రతిరోజూ దాదాపు 200 బస్సులు తిరుగుతాయి. ఎప్పుడు ప్రయాణీకులతో రద్దీగా ఈ బస్టాప్ దాదాపు నెల రోజుల క్రితం అకస్మాత్తుగా అదృశ్యమైంది. విలువైన కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్, ఇనుప వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అదేవిధంగా, ఆదిచుంచనగిరి ఆట స్థలం సమీపంలోని మరో రెండు బస్ షెల్టర్లు కూడా కనిపించకుండా పోయాయి. బస్టాండ్లు లేకపోవడంతో ప్రయాణీకులు ఎండకు, వానకు నిలబడుతూ తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు..



**న్యూఢిల్లీ:** సముద్ర గర్భం నుంచి ఖనిజాలను వెలికితీసే 'ఆఫ్‌షోర్ మైనింగ్'ను వ్యతిరేకిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్ తీరప్రాంతాల వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించాలన్న కేంద్ర నిర్ణయాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని, ఆఫ్‌షోర్ మైనింగ్ బ్లాక్‌లకు టెంటర్లను తక్షణమే రద్దు చేయాలని రాహుల్ విజ్ఞప్తి చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీరప్రాంత ఎకోసిస్టమ్ దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధికి గండిపడుతుందంటూ కోస్తాతీరంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న వివిధ వృత్తుల వారు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రధానికి రాహుల్ గాంధీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రైల్వే టికెట్ కౌంటర్‌లో కొన్నా.. ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకోవచ్చు




రైల్వే టికెట్లను.. రైల్వే కౌంటర్లలో కొనుగోలు చేస్తే ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా లేదా 139కి కాల్ చేసి రద్దు చేసుకోవచ్చు. అయితే టికెట్స్ క్యాన్సిల్ చేసుకున్న తరువాత రీఫండ్ కోసం రిజర్వేషన్ కేంద్రానికి వెళ్లాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ కొత్త చొరవ వల్ల ప్రయాణికులు తమ టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి ప్రత్యేకించి స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇది లక్షలాది మంది రైలు ప్రయాణికుల సమయాన్ని ఆదా చేస్తుందని అన్నారు. ఈ-టిక్కెట్లకు బదులుగా కౌంటర్ల నుంచి వెయిటింగ్ టిక్కెట్లు కొనుగోలు చేసిన ప్రయాణీకులు రైలు బయలుదేరే ముందు స్టేషన్‌కు వెళ్లి టిక్కెట్లను రద్దు చేసుకోవాలా?.. అని బీజేపీ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి అడిగిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ పై విధంగా సమాధానం ఇచ్చారు. గతంలో ప్రయాణికులు టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి, డబ్బు వాపసు తీసుకోవడానికి రైల్వే కౌంటర్లకు తిరిగి వెళ్లాల్సి వచ్చేది. దీనికోసం ప్రయాణికులు సమయాన్ని వృధా చేయాల్సి వచ్చేది. కొత్త ఆన్‌లైన్ టిక్కెట్ రద్దు వ్యవస్థ భారతీయ రైల్వే వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ ప్రక్రియను చాలా సౌకర్యవంతంగా ఉంటుంది.

## భారీ ఎన్‌కౌంటర్..



**రాయ్‌గఢ్:** మరో భారీ ఎన్‌కౌంటర్‌తో ఛత్తీస్‌గఢ్ ఉలిక్కిపడింది. సుక్మా జిల్లాలో ఈ ఉదయం ఎదురు కాల్పులు చోటు చేసుకోగా.. ఇప్పటిదాకా 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. సుక్మా-దంతేవాడ సరిహద్దులో ఉప్పనల్లి వద్ద గోగుండ అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిపిన కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం వాటిల్లింది. ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనపర్చుకున్నారు. ఘనటలో ఇద్దరు జవాన్లకు గాయాలైనట్లు అధికారులు ప్రకటించారు. అయితే కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం జరుగుతున్నప్పటికీ.. అధికారికంగా ధృవీకరణ కావాల్సి ఉంది. ప్రస్తుతం అక్కడ ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ పర్యవేక్షణలో డీఆర్జీ, సీఆర్పీఎఫ్ జవాన్లు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే.. గత మూడు నెలల్లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 100 మంది దాకా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టడం గమనార్హం. ఈ ఏడాది జనవరిలో భద్రతా సిబ్బందిని లక్ష్యంగా మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. అదే నెల చివర్లో.. కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఫిబ్రవరిలో బీజాపూర్ జిల్లాలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు.

బీజాపూర్-దంతెవాడ సరిహద్దుల్లోని.. గంగలూరు పరిధి ఆండ్రి దండకారణ్యంలో మార్చి 20వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు, ఓ డీఆర్‌జీ జవాన్ రాజు మరణించారు. అదే రోజున కాంకేర్ జిల్లా(%ఖుఅనెవతీ జుఅషిశీబత్‌వతీ%) ఛోటెబేథియా కోరోస్కోడో గ్రామంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.

మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్(%ూజూవతీఫ్‌అశీఅ ఖుస్త్రుతీ%) పేరిట హెూం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఇప్పటికే జరిగిన అనేక ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో.. ఆపరేషన్ కగార్ చర్యను ఖండిస్తూ మావోయిస్టులు స్పందించారు. మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటి అధికార ప్రతినిధి మోహన్ పేరిట ఓ లేఖ విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ దాడులతో 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు మావోయిస్టులు, ఆదివాసీలను కలిపి మొత్తం 78 మందిని హతమార్చారని అందులో పేర్కొన్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు ఏయే ప్రాంతాల్లో, ఎప్పుడు ఎన్‌కౌంటర్లు జరిగాయి.. ఎంతమంది చనిపోయారు.. వారి వివరాలను తెలుపుతూ మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటి అధికార ప్రతినిధి మోహన్ లేఖను విడుదల చేశారు. పోరాటం విషయంలో రాజీపడబోమని వెల్లడించారు. మావోయిస్టుల ప్రభుత్వ హత్యలను ఖండిస్తూ ఏప్రిల్ 4వ తేదీన బీజాపూర్ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. ఈ లేఖ విడుదలైన మరుసటిరోజే మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం.

# ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!

-మొదటిపేజీ తరువాయి

తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టిఆర్.

### కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టిడిపి, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43ఏళ్లుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం.

### తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్

సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అన్నారు అన్న సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ - దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ - తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టిడిపి. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టిడిపి. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టిడిపి బిసిలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టిడిపి. కుల వివక్ష లేకుండా చేసింది టిడిపి.

### మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!

మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు - ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్ధానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టిడిపి. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడం లో మన కృషి ఉంది. జిఎంసి బాలయోగి గారిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడం లో కీలక పాత్ర పోషించాం. తెలుగు దేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రెస్స్ లేకుండా పోయారు.

### అరాచకానికి ఎదురొడ్డాం...ప్యాలెస్ లు బద్దలుగొట్టాం

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్లు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయం పై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది.

### పేదరికం లేని సమాజమే టిడిపి లక్ష్యం

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం.త్వరలోనే పి4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుంది.

### కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తాం

తెలుగుదేశం పార్టీ లో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టిడిపి. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో... 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో... 1,78,041 సభ్యత్వాలు.. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు మొత్తం... 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టిడిపి. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలకు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం.

### పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా ... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం.

### రెడ్ బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుంది. కొంతమంది బాత్ రూం లో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్ధం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి,

# ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నా...

-మొదటిపేజీ తరువాయి

ప్రయత్నాలు చేశారని, అలాంటి వాళ్లందరూ కాలగర్భంలో కలిసిపోయారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా... టీడీపీని ఏమీ చేయలేకపోయారని, పార్టీ పెట్టిన ముహూర్త బలం అటువంటిది అని అన్నారు. చరిత్రలో టీడీపీ నాటి స్వర్ణయుగం అనే రోజులు శాశ్వతంగా వస్తాయని పేర్కొన్నారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు ఉద్వేగభరితంగా ప్రసంగించారు.

“2024 ఎన్నికలు ఒక చరిత్రను సృష్టించాయి. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని నిలబెట్టాలన్న ఆలోచనతో కూటమిగా ఏర్పడ్డాం. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి అఖండ విజయాన్ని సాధించాం. 93 శాతం స్ట్రయిక్ రేట్ తో అద్భుత విజయం నమోదు చేశాం. ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు ధైర్యాన్ని వీడలేదు. నేతలను, పార్టీని ఆర్థికంగా దెబ్బతీసి కుంగదీయాలని ఎన్నో కుట్రలు పన్నారు. ఆస్తులు విధ్వంసం చేసినా ఎవరికీ భయపడలేదు. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుంచుకుంటాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి ఓటమి అనేదే ఉండదు” అని చంద్రబాబు పేర్కొన్నారు.



తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా...
తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా...
తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా...
తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా...
ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా..
రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా...
సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. .. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా... అని, దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు.. ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉందని, ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి.. తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. చారిత్రాత్మక దినమైన నేటి రోజున...ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నానని.. ‘జై తెలుగుదేశం...జోహార్ ఎన్టీఆర్’ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# సూర్యలంక బీచ్ కు మహర్దశ

**ఒంగోలు :** బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ ప్రాజెక్టుకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధికి 97.52కోట్లు కేటాయించింది. రాష్ట్ర పర్యాటక శాఖ టూరిజం సమర్పించినడీపీఆర్ కు అనుగునంగా ఈ నిధులు కేటాయింపు జరిగింది. సూర్యలంక కు వచ్చే పర్యాటకులు ప్రపంచ స్థాయి పర్యాటక అనుభూతిని పొందేలా ఈ నిధులు ఖర్చు చేస్తామని రాష్ట్ర పర్యాటకమంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ నిధుల్లో పర్యాటకానుభూతిని మెరుగుపరచడానికి, కొత్త అంశాలను రూపొందించేందుకు ?15.43 కోట్లు, షాపింగ్ స్ట్రీట్ అభివృద్ధికి ?4.37 కోట్లు, స్థి పర్యాటక వాహనాల పార్కింగ్ సదుపాయాల కోసం ?7.76 కోట్లు ఖర్చు చేస్తారు. అలాగే బ్యాక్ వాటర్ కోసం ?11.69 కోట్లు, సూర్యలంక ఎక్స్ పీరియన్స్ అభివృద్ధికి ?19.36 కోట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ?18 కోట్లు వినియోగించనున్నారు.ఇంతకు ముందే అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల కోసం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 172.34 కోట్లు మంజూరు చేసింది. ఈ ఆమోదంతో, ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తం నిధులు ?269.86 కోట్లకు చేరాయి.బాపట్ల జిల్లా సూర్యలంకలోని బీచ్‌కు ఓ ప్రత్యేకత ఉంది. కొత్త రాజధాని అమరావతికే కాదు.. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు కూడా సమీపంలో ఉన్న బీచ్ సూర్యలంక. హైదరాబాద్ నుంచి 320 కిలోమీటర్ల దూరంలో ఇది ఉంది. ఇప్పటికే ఉన్న అద్దంకి-నార్కెట్‌పల్లి హైవేను నర్సరావుపేట వద్ద నుంచి బాపట్లతో కలిపేలా మరో నాలుగు వరుసల హైవేకు ఈ మధ్యనే ఆమోదం తెలిపారు. అది పూర్తైతే... హైదరాబాద్ నుంచి నేరుగా బీచ్‌కు ఫోర్‌లేన్ జాతీయ రహదారి వచ్చేస్తుంది. కోస్తా జాతీయ రహదారిని ఇప్పటికే డవలప్ చేశారు. ఇక బాపట్ల బీచ్ కేవలం సముద్ర తీరం మాత్రమే కాదు. దీంట్లోకి ఓ కెనాల్ కూడా కలుస్తుంది. దాంతో బ్యాక్‌వాటర్ టూరిజం ను కూడా డవలప్ చేయొచ్చు.అమరావతికి సముద్రతీరాన ఉన్న ప్రధాన అట్రాక్షన్ సూర్యలంక. ఇప్పటికే ఇక్కడ టూరిజం శాఖ హరిత రిసార్టులు నిర్వహిస్తోంది. ఇది కాకుండా కొన్ని ప్రైవేట్ రిసార్టులున్నాయి. సూర్యలంకను గ్లోబల్ ఐకానిక్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంలో భాగంగా స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ పథకం కోసం 101కోట్లకు డీపీఆర్ ఇచ్చింది. ఇందులో బీచ్ ఫ్రంట్ ను అభివృద్ధి చేయడం, లాండ్ స్కేపింగ్, ఫ్లోటింగ్ రెస్టారెంట్, సైక్లింగ్ జాగింగ్ ట్రాక్ ల అభివృద్ధి, సెయిలింగ్ క్లబ్ వంటి అంశాలున్నాయి. బీచ్‌లో ఐకానిక్ ధ్యానమందిరం కన్వెన్షన్ సెంటర్‌ను కూడా ప్రతిపాదించారు. బీచ్‌లో కలిసే కాలువపైన హౌస్ బొటింగ్, ఫ్లోటొంగ్ రెస్టారెంట్ ను ప్రపోజ్ చేశారు. ఇది కాకుండా సూర్యలంక సమీపంలో ప్రైవేట్ భాగస్వామ్యంలో 650కోట్లతో ఫైవ్ స్టార్ హోటళ్లు, రిసార్టులు వస్తున్నాయని కూడా డీపీఆర్‌లో పేర్కొన్నారు.స్వదేశ్ దర్శన్ 2.0 ప్రాజెక్ట్ కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ చేపట్టిన ఒక పర్యాటక అభివృద్ధి కార్యక్రమం. ఇది స్వదేశ్ దర్శన్ ప్రాజెక్ట్ కి కొత్త రూపం, దీని ద్వారా దేశీయ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడం, స్థానిక ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం, రోడ్లు, హోటళ్లు, పార్కింగ్, సమాచార కేంద్రాలు వంటి మౌలిక వసతులు కల్పించడం, భారతీయ సంస్కృతి, వారసత్వం, సంప్రదాయాలను ప్రోత్సహించడం వంటివి ఈ ప్రాజెక్టులో చేపడతారు. స్వదేశ్ దర్శన్ 2.0 ప్రత్యేకంగా సమగ్ర పర్యాటక ప్రణాళికపై దృష్టి సారిస్తుంది. ఇందులో రూరల్, ఎకోటూరిజం, ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది.

## టీడీపీలో వారికి సముచిత స్థానం..



-మొదటిపేజీ తరువాయి

కల్పించారని ఉద్ఘాటించారు. దేశంలో చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానమని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటించారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

### జాతీయ రాజకీయాల్లో టీడీపీది కీలక పాత్ర: లావు శ్రీకృష్ణదేవరాయలు

ఒక ప్రాంతీయ పార్టీగా ఎన్నో విజయాలు సాధించి.. జాతీయ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించిందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు. తెలుగువారికి జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. ఒక ప్రాంతీయ పార్టీలో కోటిమంది సభ్యత్వాలు తీసుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్యకర్తలకు కేవలం టీడీపీ పార్టీలో మాత్రమే గుర్తింపు లభిస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని... దానికోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## ‘స్థానిక ‘సంస్థల ఎన్నికల్లో అక్రమాలపై ఈసీ మౌనం ఎందుకు?’

-మొదటిపేజీ తరువాయి

కఠిన చర్యలకు తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ‘ స్థానిక సంస్థల్లో జరిగిన అక్రమాల్లో ఎలక్షన్ కమిషన్ ఎందుకు మౌనం వహిస్తోంది. ఈసీ మౌనం ప్రజాస్వామ్యానికి చేటు. మున్సిపల్ ఉప ఎన్నికల సమయంలో కూడా అక్రమాలు జరిగాయి. అక్రమాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడం దారుణం. దాడులు, దౌర్జన్యాలు చేసినా ఈసీ ప్రేక్షక పాత్ర వహించడం సరిదాదు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి’ అని మేరుగ కోరారు.

## గూగుల్‌తో టీటీడి ఒప్పందం

**తిరుమల :** తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు భక్తులు నానా కష్టాలు పడతారు. సుదూర ప్రాంతాల నుంచి అక్కడికి వస్తుంటారు. ఒక్కసారి శ్రీవారిని దర్శించుకుంటేచాలని కొందరు అనుకుంటారు. మరికొందరైతే ప్రతీ ఏడాది వెళ్తున్నారు. ప్రతీ రోజూ వేలల్లో భక్తులు అక్కడికి వస్తుంటారు. అయినా గంటల తరబడి భక్తులు క్యూ కాంప్లెక్సుల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.భక్తులకు వేగంగా దర్శనం అయ్యేందుకు టీటీడీ చర్యలు చేపడుతోంది. దీనికి టెక్నాలజీని వినియోగించుకోవాలని భావిస్తోంది. సీఎం చంద్రబాబు సూచన మేరకు గూగుల్‌తో ఒప్పందానికి రెడీ అవుతోంది. టీటీడీ-గూగుల్ మధ్య మరో వారంలో ఒప్పందం జరగనుంది. ఈ ఒప్పందం ప్రకారం తిరుమలకు వచ్చే భక్తుల దర్శనాలతోపాటు వసతి, వివిధ సేవల కోసం గూగుల్ సాయం తీసుకోనుంది.తిరుమలకు ఏ సీజన్‌లో భక్తులు అధికంగా వస్తున్నారు? రద్దీ ఎక్కువగా ఎక్కడ ఉంటోంది? ఏ టైమింగ్ ఎక్కువగా దర్శించుకుంటున్నారు? అనే సమాచారం టీటీడీ తెలియనుంది. అందుకు అనుగుణంగా గూగుల్ తన సేవలు అందించనుంది. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేసుకోవడానికి వీలవుతుంది.దర్శనానికి సంబందించిన విధివిధానాలు, డ్రెస్ కోడ్, స్థానికంగా అనుసరించాల్సిన నియమాల గురించి ఏఐ సాయంతో భక్తులు తెలుసుకోవడం ఇక ఈజీ అవుతుంది. దేశ విదేశాల నుంచి భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వారి భాషల్లో సమాచారం అందించనుంది.ఒప్పందం తర్వాత గూగుల్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. గతంలో ఎదురైన ఘటనలు దృష్టిలో ఉంచుకుని మార్పులు చేర్పులు చేయనున్నారు. ఆ తర్వాత ఏఐని వినియోగించనున్నారు. కొన్ని దేవాలయాలు ఏఐని వినియోగిస్తున్నాయి. కేవలం భక్తులకు సమాచారం అందించడానికే పరిమితమైంది. తిరుమలలో ఏఐ సేవలు ఉచితంగా అందించడానికి గూగుల్ ముందుకొచ్చింది.గూగుల్ మ్యాప్‌ల ద్వారా ఎప్పటికప్పుడు రద్దీ గురించి భక్తులు తెలుసుకోవడం వీలవుతుంది. ముఖ్యంగా భక్తులు ఎక్కువగా గదుల కోసం సీఆర్వో కార్యాలయం వస్తుంటారు. ఆ తర్వాత అన్న ప్రసాద కేంద్రం, కల్యాణ కట్ట వద్ద రద్దీ, ఆరోగ్య కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో ఇకపై ఎవర్నీ అడగాల్సిన అవసరం ఉండదు. నేరుగా ఫోన్ ద్వారానే సమాచారం తెలుసుకోవచ్చు. వారి ఫోన్‌లకే ఆయా నోటిఫికేషన్లు వస్తాయి.తిరుమలలో గూగుల్ ఏఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనుంది. తద్వారా అనుమానితులు, నిందితులు ఎవరైనా సంచరిస్తున్నారా? అన్నది నేరుగా విజిలెన్స్ సిబ్బందికి తెలియనుంది. దీంతో వారిపై నిఘా ఉంచేందుకు వీలవుతుంది. నిందితుల ఫొటోలు నిక్షిప్తంగా ఉంటాయి కూడా. ఏఐ ద్వారా దళారులకు అడ్డుకట్ట వేయవచ్చు. ఫలితంగా మోసపోయే భక్తుల సంఖ్య తగ్గడం ఖాయమన్నది టీటీడీ ఆలోచన.గూగుల్ ఏఐ ప్రాజెక్టు సక్సెస్ అయితే ఒక్కో భక్తుడికి శాశ్వత ఐడీ రానుంది. రాబోయే రోజుల్లో భక్తులు ఆ ఐడీ ద్వారానే దర్శనం, సేవలు, గదుల బుకింగ్ చేసుకోవచ్చు. ఆ భక్తుడు తిరుమల వచ్చినప్పుడు తన ఫోన్ ద్వారా సంబంధిత సేవలు తెలుస్తాయి.ఎవరెన్నిసార్లు దర్శనానికి వచ్చారు? ఎన్ని గదులు తీసుకున్నారనేది సమాచారం టీటీడీ వద్ద ఉండనుంది. కేవలం సమాచారానికి షేర్ చేయడానికి మాత్రమే కాకుండా రెండో వైపు తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు అందించే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది.

## రాప్తీడులో రంజుగా రాజకీయం

**అనంతపురం :** రాప్తాడు.. రాయలసీమలో అత్యంత సున్నితమైన నియోజకవర్గం. ఇక్కడ రాజకీయం ఎప్పుడూ హాట్ హాట్‌గా ఉంటుంది. పరిటాల ఫ్యామిలీ వర్సెస్ తోపుదుర్తి కుటుంబం ఇందుకు కారణం. తాజాగా రాప్తాడులో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు అలర్ట్ అవ్వడంతో ఘర్షణలు జరగలేదు.రాప్తాడు రాజకీయం మళ్లీ వేడెక్కింది. టీడీపీ వర్సెస్ వైసీపీ ఫైట్ ఉద్రిక్తతకు దారితీసింది. వివిధ స్థానాలకు గురువారం జరిగిన మండలాధ్యక్షుల ఉప ఎన్నికలు ఉద్రిక్తతకు కారణమయ్యాయి. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఘర్షణకు దారితీశాయి. రాప్తాడులో అసలు ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం.ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ స్థానాలకు గురువారం మండలాధ్యక్షుల ఉప ఎన్నికలు జరిగాయి. రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది..రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదాపడడంతో మండలానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు సుజాత, సాయిలీల, ఆదిలక్ష్మి, భారతి, వెంకటలక్ష్మి, చిన్నకొండయ్యలను బైండోవర్ చేయడం కోసం పోలీసులు పెనుకొండ తహసీల్దార్ వద్దకు తీసుకొచ్చారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, జడ్పీ ఛైర్ పర్సన్ గిరిజ అక్కడికి వచ్చారు.

## 30న నాద నీరాజనం వేదికపై ఉగాది కవి సమ్మేళనం

శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం




**మార్చి 29,(ప్రజా జ్యోతి) తిరుమల ప్రతినిధి** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 30వ తేది తిరుమలలోని శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న నాద నీరాజనం వేదికపై కవి సమ్మేళనం కార్యక్రమం జరగనుంది.ఏడు కొండలపై ఏడు కొండలవాడి సాక్షిగా ఏడుగురు కవులతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. 30వ తేది మధ్యాహ్నం 12 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఇందులో మన సంస్కృతి, సాంప్రదాయాలు, టీటీడీ భక్తులకు చేస్తున్న సేవలపై కవులు పద్యాల రూపంలో వివరిస్తారు. శ్రీవారి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఆస్థానంతిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఆస్థానం ఘనంగా జరుగనుంది. ఉదయం 7 నుండి 9 గంటల నడుమ ఈ ఆస్థానాన్ని బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవాన్ని టీటీడీ రద్దు చేసింది.

## బహిరంగా ప్రదేశాల పై నిఘా..

జిల్లా ఎస్పీ తుషార్ దూడి..

హైవే లలో వున్న నిర్మానుష ప్రదేశాలను తనిఖీ..



**బాపట్ల, మార్చి 29 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాలో అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను తరచు తనిఖీ చేస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాలతో శనివారం అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నామ్ హైవే పరిసర ప్రాంతాలలో నిరుపయోగంగా ఉన్న భవనాలు, వెంచర్లు ఇతర ప్రదేశాలను అద్దంకి పట్టణ సిఐ సుబ్బరాజు, సిబ్బందితో తనిఖీ నిర్వహించారు. కొరిశపాడు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ ల పరిధిలో హైవే పరిసరాలలో ఉన్న నిశిద్ది ప్రదేశాలను అద్దంకి సర్కిల్ సిఐ మల్లిఖార్జున సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా ఉండే ప్రదేశాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆ ప్రదేశాలను పోలీసు అధికారులు తరచూ తనిఖీ చేస్తూ ఉంటారన్నారు. జాతీయ రాష్ట్రీయ రహదారులు పక్కన ఉండే ప్రదేశాలు, నిరుపయోగంగా ఉన్న భవనాలు, వెంచర్లు ఇతర ప్రదేశాలలో అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉందన్నారు. బహిరంగంగా మద్యం సేవించడం, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం వున్న ప్రదేశాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వెయ్యడానికి డ్రోన్ లను వినియోగించనున్నామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతునట్లు గురించిన, జరుగుతాయని తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ లు 100,112 లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## తిండి అయినా పెట్టండి ఉపాధి కూలైన చూపించండి..

.దిగజారుతున్న ఉపాధి కూలీల బ్రతుకులు...



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** దారపర్తి పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన గ్రామాల ప్రజలకు ఏడాది పొడుగునా ఉపాధి పనులు చూపించని కూటమి ప్రభుత్వం గిరిజనలంతా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసింది కూటమి ప్రభుత్వం ఆ పంచాయతీలో విల్ అసిస్టెంట్లకు మ్యాండేస్ లేవని విధుల నుంచి వారిద్దరిని ఆపేశారు అప్పటినుంచి దాన్నే సాకుగా చూపించి గిరిజన ఉపాధి హామీ కూలీలకు పనులు ఎగ్గొట్టింది కూటం ప్రభుత్వం ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను వాళ్ళ మిత్రులైన కాంట్రాక్టర్లకు ఉపాధి చూపిస్తున్నారు ఉపాధి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశానికి తూర్పు పొడుస్తున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు కూటమి ప్రభుత్వం దారపర్తి పంచాయతీ యువజన ఉపాధి కూలీలకు పనులు చూపండి లేదా తిండి అయినా పెట్టండి అని సిపిఎం పార్టీ నాయకులతో వారి యొక్క సమస్యను చెప్పుకున్నారు సమస్యలు విన్నా సిపిఐఎం నాయకులు మీడియా ముఖంగా ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు అధికారులకు హెచ్చరించారు ఉపాధి హామీ చట్టానికి తూట్లు పడవాలని కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కూటమి ప్రవర్తన చూస్తే ఊరుకోమని ఈ సమస్యపై వచ్చేనెల 5వ తేదీన ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కేసు దర్యాప్తు ముమ్మరం

సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించిన పోలీసులు..

కేసు విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తే కఠిన చర్యలు..


ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్..




**రాజమహేంద్రవరం, మార్చి 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరంగా చేస్తున్నారు. ఆయన హైదరాబాద్ నుంచి, రాజమండ్రి వరకు వస్తున్న సీసీటీవీ ఫుటేజ్ లను పోలీసులు సేకరించారు. టోల్ గేట్లు, పెట్రోల్ బంక్ తదితర చోట్ల నుంచి సేకరించిన సీసీటీవీ ఫుటేజ్ లను రాజమండ్రి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం మీడియా ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ ఐజీ జీవిజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి సంబంధించి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని బెదిరించిన సాక్ష్యాలు, వీడియోలు ఎవరి వద్దనైనా, ఎటువంటి ఆధారాలు ఉన్నా సిట్ ఇంచార్జ్ కొవ్వూరు డి.ఎస్.పి దేవ కుమార్(9440 79 6620) అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో దర్యాప్తు పురోగతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలీసు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఇది ఇలా ఉండగా హైదరాబాదులో పాస్టర్ ప్రవీణ్ పగడాల బయలుదేరిన దగ్గర నుంచి ప్రతి మూమెంట్ విషయంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా హైదరాబాదులో బృందం ఉండి కేసు దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఐజి అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల రాజమండ్రి కి వస్తున్న విషయం ఆయన భార్యకు, రాజమండ్రిలోని మరో ఇద్దరికి తెలుసని, ఈ విషయంలో హైదరాబాదులో పాస్టర్ భార్య వద్ద నుంచి వివరాలు సేకరించినట్లు చెబుతున్నారు. అదేవిధంగా రాజమండ్రిలోని ఇద్దరు వ్యక్తు లను కూడా విచారించామని ఐజి వెల్లడించారు. అనుమానాస్పదంగా ఎటువంటి వివరాలు లభించలేదని వీరి ముగ్గురికి తప్ప పాస్టర్ రాజమండ్రి కి వచ్చే విషయం ఎవరికీ తెలియదని దర్యాప్తులో తేలినట్టు వెల్లడించారు. అదే విధంగా పాస్టర్ మృతి పై ఆయన బంధువుల్లో ఎవరు అనుమానాలు వ్యక్తం చేయడం లేదన్నారు. అయినా పోస్టుమార్టం రిపోర్ట్, మరికొన్ని రిపోర్టులు రాగానే కేసు దర్యాప్తు విషయాలు వెల్లడిస్తామని ఐజి పేర్కొన్నారు. పాస్టర్ మృతి చెందిన ప్రాంతానికి కొద్ది దూరంలో ఆయనను దాటుకుని వెళ్లిన నాలుగు కారులను దర్యాప్తు చేశామని, అనుమానాస్పద విషయాలు వెల్లడి కాలేదని తెలిపారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కేసు విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉన్నత అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నారని, ఈ కేసును ప్రత్యేక శ్రద్ధతో దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఐజి అశోక్ కుమార్, ఎస్పీ నరసింహ కిషోర్ వెల్లడించారు. కాగా ఈ కేసు దర్యాప్తుకు సంబంధించి ఎటువంటి వదంతులు, అవాస్తవాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. కేసుకు సంబంధించిన ఎటువంటి అప్డేట్స్ ఉన్న మీడియాకు మేమే తెలియజేస్తామని, తప్పు దోవ పట్టించే విధంగా తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేసి ప్రజలను రెచ్చ కొడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారి హెచ్చరించారు.

## జిల్లా ప్రజలందరికీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



మార్చి 29,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి జిల్లాలోని ప్రజలందరికీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను జిల్లా ఇంచార్జి మంత్రి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్.పి వి.హర్ష వర్ధన్ రాజు,తిరుపతి ఏం. ఎల్.ఏ ఆరణి శ్రీనివాసులు ,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డి ఆర్ ఓ నరసింహులు తదితరులు తెలిపారు.తెలుగు వారు జరుపుకునే ఈ ఉగాది పండుగను మనం తెలుగు సంవత్సరాదిగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటామని, సహృద్భావ వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవాలని తెలిపారు. ఉగాది పచ్చడిని ఆరు రుచుల (తీపి, పులుపు, వగరు, కారం, చేదు, ఉప్పు) సమ్మేళనంతో తయారుచేసే ఈ ప్రసాదం ఎంతో విశిష్టమైనది అని అన్నారు. తెలుగు సంవత్సరాది ప్రారంభం నుండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సిరి సంపదలతో తుల తూగాలని, వారికి అంతా మంచే జరగాలని వారు ఆకాంక్షించారు.

# గ్రామాలలో రైతులకు ఉపయోగపడే గ్రావెల్ రోడ్లు నిర్మిస్తున్నాము.






రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి (కొట్టి రామం.) మార్చి 29.** గత ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడే ఒక గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేయలేక పోయారని, తెలుగు దేశం హయాంలో వేసిన రోడ్లు తరువాత తిరిగి మన ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడే రోడ్లు వేస్తున్నామని మంత్రి రామానాయుడు అన్నారు.రూ 76 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పాలకొల్లు మండలం భగ్గేశ్వరం బ్రిడ్జి వద్ద రెండు గ్రావెల్ రహదారులకు,లంకల కోడేరులో వెలివెల బ్రిడ్జి వద్ద రెండు గ్రావెల్ రహదారులకు నిర్మాణాలకు మంత్రి రామానాయుడు శనివారం శంఖు స్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని, లాభసాటి వ్యవసాయాన్ని అందించి రైతన్నలకు ఆర్థికంగా ఎదిగేలా చూడాలన్నదే మా ఆలోచన అని అన్నారు. రాష్ట్రం రూ 14 లక్షల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నను అసలు వడ్డీ కడుతూ ప్రజలపై భారం లేకుండా అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా పాలన చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో వ్యవసాయ శాఖను మూత వేశారని, రైతు భరోసా కేంద్రాలను భక్షక కేంద్రాలుగా మారాయని అన్నారు.రైతులు తమ పండించిన పంటను రైసు మిల్లర్లకు తోలుకొని రోజుల తరబడి ఎదురుచూసి ఆకలితో అలమటించే వారని అన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో పండించిన పంటకు రైతులు తమకు నచ్చిన రైసు మిల్లుకు తోలుకునే స్వేచ్ఛను ఇచ్చి గిట్టుబాటు ధరను కల్పించి 48 గంటల్లో సొమ్ములను రైతులు ఖాతాలో జమ చేశామన్నారు. మా హయాంలో ఒక హెక్టారుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 20 వేల రూపాయలు ఉంటే గత ప్రభుత్వం రూ 16 వేలకు రూపాయలకు తగ్గించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక హెక్టరుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 25 వేల రూపాయలకు పెంచామన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు బకాయిలు పెట్టిన రూ 1650 కోట్ల రూపాయలను, ప్రజా ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఆధునిక యంత్రాలు ఒకటి కూడా అందించలేక పోయారని కనీసం బరకంముక్క కూడా ఇవ్వలేకపోయారన్నారు. పాలకొల్లు నియోజకవర్గం రైతులకు ఉపయోగపడే 96 గ్రావెల్ రోడ్డులు మంజూరు చేసి రైతులకు వాడుకలోకి తెస్తామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,యంపిడివో యన్.యన్.ఉమామహేశ్వర రావు,డిఇలు సి.హెచ్. సత్యనారాయణ,సి.హెచ్. వెంకటనారాయణ,పి.శ్రీనివాస రావు,ఈవోపిఆర్డి టి.మూర్తి బాబు,గ్రామ సర్పంచి చొప్పుల రజని, నాయకులు కాస కోటి వీరభద్రరావు,కుక్కల సత్యనారాయణ,అ%శీ%దే లింగయ్య,పెచ్చెట్టి నాని, కుక్కల శ్రీను, పెనుమత్స సత్యనారాయణ రాజు,,కోడి విజయ భాస్కర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మ ప్రీతీక టిడిపి

### - జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** తెలుగువారి ఆత్మ ప్రతీకగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు అన్నారు.. పొందూరు మండలం గోకర్ణ పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తో రాష్ట్రంలో అన్ని వర్గాలకు రాజకీయ చైతన్యం వచ్చిందని గుర్తు చేశారు. పార్టీ ఆవిర్భావానికి ముందు రాష్ట్రం లో బడుగు,బలహీన వర్గాల వారి జీవితం ఎంతో దుర్భలంగా ఉండేదని ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పాలనతో స్వర్ణయుగంగా మారిందని అన్నారు. అణగారిన వర్గాలకు పసుపు జెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకర్ణపల్లి మాజీ సర్పంచ్ సేపాను వెంకట చక్రధర రావు నాయుడు , పెనుబర్తి నీటి సంఘం అధ్యక్షులు గురువుపల్లి రామారావు , గురుబెల్లీ దాలినాయుడు, సేపాన వెంకట రమణారావు, గురుగుపల్లి అప్పలనాయుడు, చౌదరి పాపారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూపరాంపేట మొండివాడలలో

# సిపిఎం ప్రజా చైతన్య యాత్ర

**బద్వేల్ మార్చి 29 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో శనివారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర నేడు రెండవ వార్డు రూపరాంపేట, మొండివాడ, శ్రీ జాంబవంత నగర్ లలో సిపిఎం బృందం పర్యటించడం జరిగింది. సిపిఎం నాయకత్వానికి అక్కడి ప్రజలు అనేక సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని మాట్లాడుతూ మున్సిపాలిటీ రెండవ వార్డు రూపరాంపేట,మొండివాడ, జాంబవంత నగర్ లలో నివసిస్తున్న వారిలో అత్యధికులు దళిత సామాజిక వర్గానికి చెందిన వారని, మొండివాడలో నివసిస్తున్న వారు బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని వీరంతా కూలి నాలి చేసుకొని జీవనం సాగించే నిరుపేదలని అనేక సంవత్సరాలుగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని నివాసాలు ఉన్నప్పటికీ మొండివాడ ప్రజలకు నేటికీ ఉన్నచోట పక్కా గృహం నిర్మించుకొనుటకు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం లేదని, సదరు కాలనీలలో మురికి కాలువలలో నీరు ప్రవహించక చెత్త పేరుకొని దుర్వాసన వెదజల్లుతూ దోమలకు ఉత్పత్తి కేంద్రాలుగా కాలువలు ఉన్నాయని కాలువలలో మురికిని సైతం తొలగించడం లేదని, దోమల నియంత్రణకు ఎటువంటి క్రిమిసంహారక మందులను కూడా చల్లడం లేదని, నిత్యం రద్దీగా ఉండే అమ్మవారి శాల వీధి నుండి నెల్లూరు మెయిన్ రోడ్ లోకి కలిసే ప్రధాన వీధిని సైతం పాలకుల అనైక్యత వల్ల సిమెంటు రోడ్డు నిర్మాణం నిలిచిపోయిందని, రూపరాంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద గల మురికి కాలువ నీరు దిగువకు ప్రవహించక అక్కడే నిలువ ఉండడం వలన నిత్యం జనావాసాలకు ఇబ్బంది కలుగుతుందని, రూపరాంపేట, శ్రీ జాంబవంత నగర్ లలో అన్ని వీధులలో రోడ్డులు పూర్తిగా పాడైపోయి గతుకుల మాయమయ్యాయని నూతన సిమెంటు




రోడ్డులు నిర్మించడంలో మున్సిపల్ అధికారులు పాలకులు దళిత కాలనీలను మరిచారని, శ్రీ జాంబవంత నగర్ సంబంధించిన స్మశాన వాటిక సైతం కబ్జాలకు గురవుతున్న స్మశాన వాటిక అభివృద్ధికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేసి స్మశానాన్ని అభివృద్ధి చేయాలని కాలనీవాసులు సిపిఎం యాత్ర బృందానికి తెలిపారని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పాలకులు స్పందించి దళిత కాలనీలలో పర్యటించి ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ సభ్యులు పసుపుల మోక్షమ్మ, షేక్ మస్తాన్ షరీఫ్, సగిలి రాయప్ప, శాఖ కార్యదర్శులు ఊటుకూరు బాలమ్మ, మూరా ప్రసాద్, షేక్ మస్తాన్ బీ, షేక్ ఆదిల్, నాయకులు బాల గురయ్య, సుధాకర్, రామకృష్ణ, యువరాజు, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# మైనరు డ్రైవింగుతో చట్టపరమైన చిక్కులు ఎన్నో..

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.

**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** మైనరు డ్రైవింగు కు స్వస్తి పలకాలని యువతకు పిలుపునిచ్చిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులు, వాహనదారులకు విజ్ఞప్తి చేసిన జిల్లా ఎస్పీ. మైనరు డ్రైవింగ్ కు పాల్పడిన వారిపై 2024లో 2747 కేసులు, 2025 (మార్చి వరకు) 976 కేసులు నమోదు చేసినట్లుగా తెలిపిన జిల్లా ఎస్పీ. మైనరు డ్రైవింగుతో చట్టపరమైన చిక్కులు తప్పవని, 18సం.లు లోపు వయస్సు కలిగిన వ్యక్తులు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అటువంటి వ్యక్తులు డ్రైవింగు చేయుట వలన రహదారి ప్రమాదాలు, అనర్ధాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 29న అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - మైనర్లు వాహనాలు నడపడంలో తగినంత అనుభవం, ప్రమాదాలను అంచనా వేసే నేర్పు లేకపోవడం, వాహనాల వేగాన్ని నియంత్రించలేక పోవడం, ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు తరుచూ ఉల్లంఘించడం, రహదారి భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వలన రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటాయన్నారు. మైనర్లు వాహనాలు నడుపుట వలన కలిగే అనర్ధాలకు వాహన యజమానులు, వారి తల్లిదండ్రులు చట్టరీత్యా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మైనర్లు వాహనాలు నడిపి



ప్రమాదాలకు కారకులైతే ప్రమాద భీమాను చెల్లించేందుకు సదరు భీమా కంపెనీలు నిరాకరిస్తాయన్నారు. మైనర్లుకు వాహనాలు నడిపే అర్హత లేని కారణంగా భీమా చెల్లింపులు నిరాకరిస్తే, ఆ ఆర్ధిక భారం కుటుంబంపైనే పడుతుందని, భీమా సొమ్ము చెల్లించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపైనే పడుతుందన్నారు. ఈ కారణంగా కుటుంబ సభ్యులు ఆర్ధికంగా సొమ్మును నష్టపోవాల్సి వస్తుందన్నారు. మైనర్లు వాహనాలు నడుపుటలో అనుభవం లేని కారణంగా ఇతరుల ప్రాణాలకు, రహదారిలో నడిచే వ్యక్తుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. కావున, వాహనదారులు, మైనర్లు తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు నడిపే అర్హత (లైసెన్సు) లేకుండా డ్రైవింగుకు అనుమతించవద్దన్నారు. డ్రైవింగుకు సంబంధించి శిక్షణ పూర్తయి, నిర్ధేశించిన వయస్సు వచ్చిన తరవాతనే లైసెన్సు పొంది, వాహనం నడిపే అర్హత సాధించిన తరువాతనే డ్రైవింగుకు ఉపక్రమించాలని కోరారు. ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనరు డ్రైవింగు వలన కలిగే ఇబ్బందులు, అనర్ధాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపేందుకు మైనర్లు దూరంగా ఉండాలన్నారు. చట్టపరమైన నిబంధనలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. కావున, వాహనాలను డ్రైవింగు చేసేందుకు మైనర్లును అనుమతించ వద్దని, వాహన యజమానులు, తల్లిదండ్రులు వారి పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. మైనరు డ్రైవింగును జిల్లా పోలీసు యంత్రాంగం తీవ్రంగా పరిగణించి మైనరు డ్రైవింగుకు పాల్పడిన వారిపై 2024లో 2747 కేసులు, 2025 (మార్చి వరకు) 976 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## పాలకొల్లు నియోజకవర్గంలో

# గ్రామ గ్రామాన టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాలకొల్లు . ప్రజాజ్యోతి. (కొట్టి రామం.).** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పాలకొల్లు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన గ్రామాన టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెనుమదం లో జరిగిన కార్యక్రమంలో పెనుమదం నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలలోనే జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 203 సీట్ల తో అధికారం లోకి వచ్చి ముఖ్యమంత్రి కావడం చరిత్రా త్మకమన్నారు. ఎన్టీఆర్ మొదలు పెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ అమలు జరుగుతున్నా యన్నారు. టీడీపీ నాయకులు తానేటి బాబూరావు, బి శ్యాంబాబు నామవరపు రవికుమార్ తంగెళ్ల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.వేడంగిలో సీనియర్ నాయకులు కొట్టి రామం టీడీపీ జెండాను ఆవిష్కరించగా టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కొండేటి ప్రసాద్ బొలిశెట్టి మంగయ్యనా యుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ టీడీపీ ని స్థాపించిన రెండు నెలల కాలంలోనే పోడూరు మండ లంలో వేడంగి లో మొట్టమొదటిగా టీడీపీ గ్రామ కమిటీని ఏర్పాటు చెయ్యటం, టీడీపీ జెండాను ఆవిష్కరించటం జరిగిం దని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు యర్రంశెట్టి చంద్రశేఖర్ జక్కంపూడి వీరబ్రహ్మం దుప్పనపూడి సూర్యచంద్ర రావు బాలం పురుషోత్తం తోట కుమార్ చింతారావు రేఖపల్లి వెంకన్న వై నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.





### ఏఐ టెక్నాలజీ భవిష్యత్తులో ఎలా ఉండబోతుంది అన్న దాని పై శిక్షణ...

**శృంగవరపుకోట, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శ్రీ వివేకానంద కళాశాలలో ఎన్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ అయినటువంటి ఎన్ వెంకటకృష్ణ ఏఐ టెక్నాలజీ యొక్క ఉపయోగాన్ని గురించి అలాగే ఏఐ టెక్నాలజీ భవిష్యత్తులో ఎలా ఉండబోతుంది అన్న దాని గురించి సంబంధించినటువంటి సెమినార్ను డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించడానికి ఏ విధంగా కృషి చేయాలి అన్న విషయాన్ని తెలియజేయడం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ ఆర్ కే ప్రసాద్ మరియు ప్రిన్సిపల్ ఎం భాస్కరరావు మరియు కంప్యూటర్ ఫ్యాకల్టీ మరియు డిగ్రీ మొదటి మరియు రెండవ సంవత్సరం కంప్యూటర్ విద్యార్థులందరూ కూడా పాల్గొనడం జరిగింది.



### బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్..** తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏలేశ్వరం నగర పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షులు మూది నారాయణస్వామి,బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను పార్టీ శ్రేణుల సమక్షంలో పట్టణ అధ్యక్షులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులకు,కార్యకర్తలకు స్వీట్లు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోపి, నారాయణ స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పేదల పక్షాన పని చేస్తుందని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు, కౌన్సిలర్లు పెంద్ర శ్రీను,కోణాల వెంకటరమణ, ఎండగుడి నాగబాబు, రాయుడు చిన్నా,సామంతుల గోపి,గట్టెం పెదకాపు, అనంతారపు రాజు,రుచి రమేష్ అధిక సంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### న్యాయం చేయండంటూ పోలీస్ స్టేషన్ ఎదుట గిరిజన మహిళ అవేదన





**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్.** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం కంబాలపాలెం గ్రామానికి చెందిన సిరుబోతుల రామకృష్ణపై ఫారెస్ట్ అధికారులు తప్పుడు కేసు బనాయించి ఈ నెల 15వ తేదీ నుండి ప్రతీ రోజు పిలిపించి చేయని పనిని ఒప్పుకోమంటూ తనభర్తను చిత్ర హింసలకు గురిచేసారంటూ బాధితుడి భార్య లక్ష్మి పార్వతి ఆవేదన వ్యక్తం చేస్తూ బోరున విలపించారు.ఈ నెల 26వ తేదీ నుండి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉషారాణి,ఆమె భర్త వారి అనుచరులు నా భర్తను కనపడనివ్వకుండా చేశారని ఆరోపించింది.దీనిపై తన భర్త ఎక్కడ వున్నాడో తెలియక ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో ఈ నెల 28 న హెబియస్ కార్పస్ పిటిషన్,(8394/2025) దాఖలు చేసింది.దీనిపై ఫారెస్ట్ అధికారికి హైకోర్టు నుండి ఫారెస్ట్ రెంజర్ ఉషారాణికి,పోలీసులకు బాధితుడును వచ్చేనెల 1వ తేదీన హైకోర్టుకు హాజరుపరచాలని నోటీసులు జారీ చేశారని తెలిపింది. దీనిపై ఈ నెల 28న అనగా శుక్రవారము సాయంత్రం 5,6 గంటల ప్రాంతంలో హెబియస్ కార్పస్ పిటిషన్ ఫైల్ చేశామని కక్షతో పరిమితడకలో మా వద్దకు రేంజర్ ఉషారాణి తమ భర్త మరియు సిబ్బంది వచ్చి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేసారని బాధితుడి భార్య లక్ష్మీపార్వతి తెలిపింది.నా భర్తను వదలాలంటే నన్ను ఖాళీ పేపర్ పై సంతకం చేయమని బలవంతంగా సంతకం పెట్టించుకున్నారని తెలిపింది.నాకు నమ్మకం తోచక ఏలేశ్వరం పోలీసు స్టేషన్ కు నిన్నటి రాత్రి వచ్చామని,ఎస్టీ మహిళనైన నన్ను అర్ధరాత్రి రెండు గంటల వరకు స్టేషన్లోని పడికాపులు కాచానని ఆవేదన వ్యక్తం చేసింది.తమకు న్యాయం చేయాలని నా భర్తను నా దగ్గరికి పంపించాలని ఈ సందర్భంగా మీడియా ముఖంగా తాను మాట్లాడలేని స్థితిలో ఉండటం చేత బాధిత మహిళ చెల్లి మీడియాతో వ్యక్తపరిచింది..

### ఘనంగా రామభద్రపురం టిడిపి 43వ ఆవిర్భావ వేడుకలు..



**గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** గంట్యాడ మండలం, రామభద్రపురం గ్రామంలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామభద్రపురం ప్రెసిడెంట్ సాంబమూర్తి పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ అర్జున కాళీ, సాంబమూర్తి, దేవుడు, చిన్న బాబు, మరియు మహిళలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే

# 107 108 జీవోలను రద్దు చేయాలి

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం. గిరిజన యూనివర్సిటీకి పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయాలి. యువగలం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ. విజయనగరం: రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఏఐఎస్ఎఫ్ విజయనగరం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక అమర్ భవన్ నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ.. ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఇచ్చినటువంటి హామీలో భాగంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు, వైసీపీ ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత చదువులకు దూరం చేసే పద్ధతులలో జీవో నెంబర్ 77 తీసుకువచ్చి కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలు చదివే వారికి మాత్రమే ఫీజు రీయింబర్స్మెంట్ పథకం వర్తింపజేస్తుందని ప్రైవేట్ విద్యాసంస్థల్లో పీజీ చేసే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వర్తించదని జీవో నెంబర్ 77 తీసుకోవడం జరిగిందన్నారు, తక్షణమే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులతో కిటకిటలాడుతున్న యూనివర్సి టీలలో రాష్ట్రవ్యాప్తంగా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ తీసుకోవడం వల్ల యూనివర్సిటీలో విద్యార్థులు లేనటువంటి దౌర్భాగ్యమైనటు వంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలో బాగుపరచాలంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కామన్ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షను రద్దుచేసి ఏ యూనివర్సిటీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష హ యూనివర్సిటీ నిర్వహించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యను పేదలకు దూరం చేసే విధంగా జీవో నెంబర్ 107 108 తీసుకువచ్చి వైద్య విద్యను కోట్ల రూపాయలకు అమ్ముతుండడంతో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ జీవోలను రద్దు చేస్తూ ప్రతి పేద విద్యార్థికి వైద్య విద్యను అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని గుర్తుకు చేశారు, తక్షణమే పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే జీవో నెంబర్ 107 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఎన్ .నాగభూషణం మాట్లాడుతూ.. విజయనగరం జిల్లాలో గిరిజన యూనివర్సి టీకి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు అలాగే శిధిలావస్థలో ఇప్పుడు ఉన్న హాస్టల్ ను సెలవులు కాలంలో మరమ్మత్తుల పనులు చేయాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని పేర్కొన్నారు,రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకరం చుడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి,గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు ఏ.సుమన్ శ్రావణ్ కుమార్ , బి.ప్రవీణ్ కుమార్ , బి శంకర్రావు, సిహెచ్.నరేంద్ర కె.భాను. యు.సాయి నిరంజన్.డి సంతోష్,కె.కోటేశ్వరరావు వై.నీరజ్, హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు




# తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ టిడిపి





**43 ఏళ్ల ప్రస్థానం రాష్ట్రం అంతటా ప్రగతి పథం**

**విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరం నాయుడు**

**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:** తెలుగువారి ఆత్మ గౌరవ నినాదంతో దివంగత నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరం నాయుడు అన్నారు. జి సిగడాం మండలం దవలపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ఫలాలను మొట్టమొదటిగా అందించింది టిడిపి ప్రభుత్వమే అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తో రాష్ట్రంలో అన్ని వర్గాలకు రాజకీయ చైతన్యం వచ్చిందని గుర్తు చేశారు. పార్టీ ఆవిర్భావానికి ముందు రాష్ట్రం లో బడుగు,బలహీన వర్గాల వారి జీవితం ఎంతో దుర్భలంగా ఉండేదని ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పాలనతో స్వర్ణయుగంగా మారిందని అన్నారు.ఎన్టీఆర్ మరణానంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించి రాష్ట్రాన్ని ఐటి పరంగా అభివృద్ధి పరిచారన్నారు. అణగారిన వర్గాలకు పసుపు జెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే నడు కుదుటి ఈశ్వర రావు , ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు వై శ్రీనివాస రావు ( నీటి సంఘం సభ్యులు ), పి స్వాతి కుమార్ , ఏ కామేసు , పి నారాయణ రావు , పి రాజేష్ , కె మల్లేష్ , వై నరసింహ రావు , హెచ్ లక్ష్మణ రావు , ఎం సత్యం , ఎస్ మోహన్ రావు , ఎం రాము , పి ముకుంద , టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు సంక్షేమ పథకాలకు ఆద్యులు టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్.

**రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.**



**పాలకొల్లు. ప్రజా జ్యోతి (కొట్టి రామం ) మార్చి 29.** రాష్ట్రంలో కొనసాగుతున్న పలు సంక్షేమ పథకాలకు ఆద్యులు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం తొమ్మిది నెలలలో అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుదేనని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక గాంధీ బొమ్మల సెంటరులో స్వర్గీయ యన్టీఆర్ విగ్రహానికి మంత్రి రామానాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లుఅర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి సంక్రాంతి, క్రిస్టమస్,రంజాన్ ఎంత పెద్ద పండుగలో అదే స్థాయిలో తెలుగుదేశం ఆవిర్భభవ దినోత్సవం పండుగ వేడుకలు రాష్ట్రంతో పాటు మన తెలుగువారు ఉన్నచోట కూడా ఘనంగా జరుగుతున్నాయని అన్నారు.నాడు ఎన్టీఆర్ అమలు జరిపిన సంక్షేమ పథకాలు నేడు ప్రపంచమంతా ఆదర్శంగా నిలిచాయని, నిరుపేదలు ఆర్థికంగా ఎదిగి
సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం కలిగిందని అన్నారు. జాతీయస్థాయిలో కాంగ్రెసేతర పార్టీలను కూడగట్టి నేషనల్ ఫ్రంటు ఏర్పాటు ఏర్పాటుచేసి చైర్మన్ గా వ్యవహరించిన అన్న ఎన్టీఆర్ దేశానికే ఆదర్శనీయులు అయ్యారని అన్నారు.ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకుని చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు,సంస్కరణలతో మంచి ప్రజాపాలన సాగిస్తున్నారని అన్నారు. చరిత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిపోయేలా అమరావతి రాజధాని,పోలవరం ప్రాజెక్టు పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు చంద్రబాబు కల్పించనున్నారని అన్నారు.రెండు రూపాయలు కిలో బియ్యం,వెనుకబడిన తరగతులకు రాజకీయ రిజర్వేషన్లు,పక్కాఇండ్లు, పింఛన్లు,దీపం పథకం,డ్వాక్రా సంఘాలు,మహిళలకు ఆస్తిలో సమాన హక్కు,తదితర పథకాలు కల్పించిన ఘనత టిడిపిదేనని అన్నారు.విజన్ 2020 పెడితే ఆ రోజు ప్రతిపక్షం హేళన చేశారని సైబరాబాదును సాఫ్టువేరు రంగం ద్వారా పక్క రాష్ట్రాలకు వెళ్ళనవసరం లేకుండా యువతి,యువకులు వేలాదిమంది ఉద్యోగ అవకాశాలు పొంది లక్షలాది రూపాయలు జీతం పొందుతున్నారని అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కోటి సభ్యత్వాలతోపాటు భీమా పథకం వర్తింప చేస్తున్న ఏకైక పార్టీ టిడిపి అన్నారు. నారా లోకేష్ యువగలం పాదయాత్ర ద్వారానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రాష్ట్ర యువతీ యువకుల భవిషత్తు కోసం నిరంతరం ఆలోచనలు చేసే వ్యక్తి అన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో పేదలు బడుగు బలహీన అట్టడుగు వర్గాల సంక్షేమ పథకాలకు నాంది పలికిన ప్రజాపార్టీ అన్నారు.చంద్రబాబు ఆనాడు 2020 విజన్ తో ప్రగతి సాధించారని,నేడు 2047 విజన్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని మంత్రి రామానాయుడు అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి పండ్లు, రొట్టెలు, పాలు మంత్రి రామానాయుడు అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, హాస్పిటల్ సూపర్డెంటు డా.ఓ రవికుమార్, వైద్యాధికారులు, నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చేట్టి బాబు,ఉన్నమట్ల కబర్ధి,కోడి విజయభాస్కర్, జక్కంపూడి కుమార్,కర్నేని రోజారమణి, కర్నేని గౌరునాయుడు, మామిడిశెట్టి పెద్దిరాజు, పాలవలస తులసీరావు, ధనాని సూర్యప్రకాష్,బందెల భాస్కరరావు,పాముల రజినీకుమార్,షేక్ శిలార్, సల్మాన్ భాజీ, మల్లంపల్లి పకీరుబాబు,వట్టం గణేష్, బోనం నాని,చినమిల్లి గణపతిరావు,అందే కోటివీరభద్రం,పీతల శ్రీనివాసు, టిడిపి,బిజెపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వెన్నా శివ ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**శంఖవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ) ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.పార్టీ జెండా ఎగురవేసి పార్టీ శ్రేణులకు స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులోనూ,అధికారంలో లేనప్పుడు ప్రజల సమస్యలపై వారి పక్షాన నిలబడటంలోనూ ప్రత్యేక ముద్ర వేసుకుందని అన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పెద్దఎత్తున జరిగిందన్నారు.కూడు,గుడ్డ, నీడ నినాదంతో తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ కే చెందుతుందని వెన్నా శివ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాదనాల లక్ష్మీబాబు, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడివలస లో టిడిపి పార్టీ ఆవిర్భావం వేడుకలు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పొందూరు మండలం తాడివలస గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తాడివలస సర్పంచ్ తమ్మినైన మణెమ్మ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఓ చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు. బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం , పక్కా ఇళ్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేదవాడి గుండె చప్పుడుగా ఎన్టీఆర్ నిలిచారని తెలిపారు. తెలుగువారు ఉన్నంత వరకు టిడిపి పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మినైన లక్ష్మణరావు, ప్రస్తుత నీటి సంఘాల అధ్యక్షులు దానేటి సత్యన్నారాయణ, కోపరేటివ్ కమిటీ మాజీ సభ్యులు సీపాన భాస్కరరావు,సనపల వేణుగోపాలరావు, చింతాడ లక్ష్మణరావు,ఇలపండ భూలక్ష్మి ,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## నవోదయ ఫలితాల్లో మినర్వ విద్యార్థి ప్రతిభ





**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** జవహర్ నవోదయ ప్రకటించిన ఫలితాలలో మినర్వా స్కూల్ విద్యార్థి సిరికి నిహాల్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు హెచ్ఎం మల్లికార్జున్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశా ల చైర్మన్ మురళీకృష్ణ విద్యార్థిని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఆనంద్ జోష్ కుమార్, మట్టపర్తి లక్ష్మణ్ కుమార్ పాల్గొని విద్యార్థిని అభినందించడం జరిగింది.

## తెలుగువాడి గుండెచప్పుడు ఎన్టీఆర్

**ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రన్న పాలన**

**పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రతీ ఒక్క తెలుగువాడి గుండె చప్పుడు ఎన్టీఆర్ అని టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నేతలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, అనకాపల్లి చిన రంగ మాట్లాడారు .తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. బడుగు ,బలహీన వర్గాల శ్రేయస్సుకు , పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ అధినేత ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారదర్శక పాలన అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , దండా రవికుమార్ , మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాసరావు ,అనకాపల్లి శ్రీనివాస రావు, పోలాకి బాల , భాస్కర రావు ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, మార్చి29, ప్రజా జ్యోతి న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు ఆదేశాలు మేరకు టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తాళ్లపూడి మండల పరిధిలోని అన్ని గ్రామాలల ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన తాళ్లపూడిలో మండల అధ్యక్షుడు నామనపరమేశ్వరరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తాడిపూడి గ్రామంలో నామా కొండబాబు యూత్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి అనంతరంపార్టీ శ్రేణులకు స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులోనూ,అధికారంలో లేనప్పుడు ప్రజల సమస్యలపై వారి పక్షాన నిలబడటంలోనూ ప్రత్యేక ముద్ర వేసుకుందని అన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పెద్దఎత్తునజరిగిందన్నారు. కూడు,గుడ్డ, నీడ నినాదంతో తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ కే చెందుతుందని అన్నారు చంద్రబాబు లోకేష్ సారధ్యంలో పార్టీని ప్రజల్లోకి మరింత ముందుకు తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఘనంగా ముగిసిన మూడవ అఖిల భారతీయ సంస్కృత చాత్ర ప్రాతిభ సమరోహం.







**ప్రజాజ్యోతి, మార్చి 29, తిరుపతి జిల్లా ప్రతినిధి.** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో ప్రతి సంవత్సరం భారతదేశంలోని సంస్కృత విశ్వవిద్యాలయాల్లో అధ్యయనం చేస్తున్న సంస్కృత విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీయడానికి నిర్వహించేటువంటి ఆల్ ఇండియా సాంస్క్రిట్ స్టూడెంట్స్ టాలెంట్ ఫెస్టివల్ 2024-25 ముగింపోత్సవ కార్యక్రమం ఈరోజు విశ్వవిద్యాలయంలోని ఇండోర్ స్టేడియం నందు ఘనంగా జరిగినది. అనంతరం విశ్వవిద్యాలయ అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల విచ్చేసినటువంటి అతిథులకు, వేదికాశీనులకు స్వాగతభాషణం చేసి స్వాగతీకరించి వారిని సన్మానించడం జరిగినది. అనంతరం వాగ్వర్ధినీ పరిషత్ కోఆర్డినేటర్ డా.సి.హెచ్ నాగరాజు మాట్లాడుతూ ఈ మూడు రోజుల అఖిల భారతీయ సంస్కృత విద్యార్థుల ప్రతిభా సమారోహం రిపోర్ట్ను చదివి వినిపించారు. మూడురోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడానికి అవకాశం కల్పించిన విశ్వవిద్యాలయ కులపతులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సర్ ప్రొ.వి.ఉమ విచ్చేసి టాలెంట్ ఫెస్టివల్ గొప్పతనాన్ని వర్ణించారు. భారతదేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుండి 200 పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గొప్ప విషయమని, వచ్చినటువంటి విద్యార్థులు వారి వారి పోటీలలో ప్రతిభను ప్రదర్శించడం, ఆ ప్రతిభా ప్రదర్శన ద్వారా వారి జీవన భవిష్యత్తుకు ఉత్తమ బాటలు వేయడమనేది టాలెంట్ ఫెస్టివల్ ద్వారా లభిస్తుందని వివరించారు. విజేతలకు అభినందనలు, శుభాశీస్సులు తెలియజేశారు. అనంతరం సారస్వత అతిథులు విశ్వవిద్యాలయ విశిష్టాద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ప్రొ.కె.ఇ.దేవనాథన్ మాట్లాడుతూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వలనే ఈ రోజు ఉన్నత స్థానంలో ఉన్నానని, గొప్ప గొప్ప పదవులను అనుభవించానంటే దానికి కారణం రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయమని అటువంటి గొప్ప విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న మీరందరూ ధన్యులని తెలియజేస్తూ విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియజేశారు.
అనంతరం విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభను బయటకు తీసి వారిని ప్రోత్సహించి, భారతీయ సంస్కృతిని, భారతీయ జ్ఞాన సముపార్జనే ముఖ్యోద్దేశంగా ప్రతి సంవత్సరం అఖిల భారత స్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విశ్వవిద్యాలయం ద్వారా విద్యార్థుల ప్రతిభోన్నతికి మరియు సంస్కృత జ్ఞాన ప్రసారానికి ఎన్నో విశేషమైనటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు. వచ్చే సంవత్సరం నుండి ప్రత్యేకించి సాంస్కృతిక పోటీలను కూడా అఖిల భారతీయ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం వాగ్వర్ధినీ పరిషత్ అడిషనల్ కోఆర్డినేటర్ డా.ఉదయన హెగ్డే ఈ మూడు రోజుల పాటు వివిధ పోటీలలో విజేత అయినటువంటి విద్యార్థుల పేర్లను ఆహ్వానించగా, వేదికపై ఉన్నటువంటి అతిథులు విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగినది. విజేతలకు స్వర్ణ పథకంతో పాటు నగదు బహుమతి కూడా అందించడం జరిగినది.

**విజయ వైజయంతి పురస్కారాన్ని కైవసం చేసుకున్న జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి విద్యార్థులు**

ఈ పోటీలలో అత్యధిక బహుమతులు పొందినటువంటి విశ్వవిద్యాలయానికి విజయ వైజయంతి ఇవ్వడం జరుగుతుంది. ఆ విజయ వైజయంతి పురస్కారాన్ని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి పొందడం జరిగినది. వారికి అతిథులు షీల్డ్ ను బహుకరించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్గా సాహిత్య విభాగ సహాచార్యులు డా.సి.హెచ్ నాగరాజు, అడిషనల్ కోఆర్డినేటర్గా వ్యాకరణ విభాగ సహాయకాచార్యులు డా. ఉదయన హెగ్డే వ్యవహరించి ఈ కార్యక్రమాన్నంతటిని కూడా మూడురోజుల పాటు చక్కగా సమన్వయం చేసుకొని ఘనంగా నిర్వహించడం జరిగినది. సభా సంచాలకులుగా ఎడ్యుకేషన్ విభాగ సహాయకాచార్యరాలు డా.ఎస్.వైష్ణవి వ్యవహరించి చక్కగా సభను నడిపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కులానుశాసకులు ప్రొ.సి.రంగనాథన్, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ, సాహిత్య సంస్కృతి డీన్ ప్రొ. సత్యనారాయణ ఆచార్య, వేద వేదాంగ డీన్ ప్రొ.కృష్ణేశ్వర ఝా, ఎ.పి.ఆర్.ఓ డా.కనపాల కుమార్, విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, వివిధ విశ్వవిద్యాలయాల నుండి విచ్చేసిన విద్యార్థులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యం

:ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు..

**ప్రజా జ్యోతి, మార్చ్ 29, తిరుపతి జిల్లా ప్రతినిధి** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు త్వరలో వార్డుబాట ను ప్రారంభిచనున్నట్లు ఆయన ప్రకటించారు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తన కార్యాలయంలో ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజాదర్భార్ లో మొత్తం 76 వినతులు రాగా మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించి 33 వినతి పత్రాలు వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 14 వినతి పత్రాలు అందాయి. టిటిడి, దేవాదాయశాఖకు సంబంధించి 8 మంది ఎమ్మెల్యేకు వినతులు ఇచ్చారు. పోలీసు శాఖకు సంబంధించి మూడు, నీటిపారుదల శాఖకు సంబంధించి ఒక వినతి వచ్చాయి. మిగిలిన 17 వినతులు సాధారణ సమస్యలకు సంబంధించి రాగా వీటిలో కొన్నింటిని ఫోన్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణం పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల సమస్యల పరిస్కారించడానికి ప్రజాదర్బార్ తోపాటు జనవాణి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్భార్ ను ఇకపై ప్రతి శనివారం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. కాగా సమస్యలను



ప్రత్యక్షంగా తెలుసుకోవడంతోపాటు పరిష్కారం కోసం త్వరలో వార్డుబాట నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహశిల్దార్ రామచంద్రయ్య, ఎస్పీడిఎల్ ఏడి రామాంజనేయులు, కార్పోరేటర్లు నరసింహాచ్చారి, నరసింహా, ఎన్డీఏ నాయకులు తమ్మినేని వెంకటేశ్వర రావు, రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాస్, మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్, బాబ్జి, కీర్తన, బాలిశెట్టి కిషోర్, కెఎంకే లోకేష్, హరిశంకర్, మునస్వామి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, జీవకోన సుధా, రాజేష్ ఆచ్చారి, ఆముదాల వెంకటేశ్, లక్ష్మీ, రాధా పాల్గొన్నారు.

## పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, 7 మద్యం సీసాల స్వాధీనం.

**పాలకొల్లు మార్చి 29 ప్రజాజ్యోతి న్యూస్** : పాలకొల్లు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శనివారం నిర్వహించిన దాడులలో పాలకొల్లు మండలం, చింతపర్రు గ్రామంలో ఎన్ . కన్నయ్య అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సిఐ మద్దాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా ఎవరు మద్యాన్ని విక్రయించిన అటువంటి వారిని పకడ్బందీగా పట్టుకుని చట్టపకారం కఠినంగా శిక్షిస్తామని తెలిపారు, అంతేకాకుండా బెల్ట్ షాపు నిర్వహించిన వారికి మద్యాన్ని ఇచ్చిన సంబంధిత మద్యం దుకాణం పై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## అంటరానితన నిర్మూలనకై ప్రజలకు పౌర హక్కుల పై అవగాహన సదస్సు

**తూర్పుగోదావరి జిల్లా ,తాళ్లపూడి మండలం, మార్చి29, ప్రజాజ్యోతి న్యూస్** జస్టిస్ డాక్టర్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల మేరకు అంటరానితనం పారద్రోలుట మరియు షెడ్యూల్ కులాలు తెగలు వారిపై జరిగే అత్యాచారములను వాటిని నిర్మూలించి ప్రజలను చైతన్యం పరుచుటకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెలలో నిర్వహించే పౌర హక్కుల అవగాహన కార్యక్రమాన్ని శనివారం మలకపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ మరియు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి ముప్పిడి ప్రకాశరావు,పంచాయతీ కార్యదర్శి కామేశ్వరి,హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు



## ఏప్రిల్ 3న " హరిద్రా ఘటనం" తో ఒంటిమిట్ట శ్రీరాముని కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం



**ప్రజాజ్యోతి,మార్చి 29,తిరుమల/(ఒంటిమిట్ట) ప్రతినిధి** ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 3న "హరిద్రా ఘటనం"తో అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి.ఇందులో భాగంగా గురువారం ఉదయం గర్భాలయం లోపల పసుపు కొమ్ములకు, రోళ్ళు, రోకళ్లకు స్వామి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పసుపు కొమ్ములను పోసి సాంప్రదాయ బద్దంగా రోలులో దంచనున్నారు. తద్వారా శ్రీ సీతా రామ కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు ప్రారంభమవుతాయి.
పసుపు దంచే కార్యక్రమంలో వచ్చిన పసుపును ఉత్సవరులకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో తలంబ్రాల తయారీకి ఉపయోగిస్తారు.

## అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బద్వేల్ మార్చి 29 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలోని వీరారెడ్డి కాలేజ్ ఆవరణంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ . బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు. కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.




## సుందరరాజ స్వామికి 7 లక్షలు విలువైన ఆభరణాలు బహుకరణ

**మార్చి 29, ప్రజా జ్యోతి, తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ సుందరరాజ స్వామికి హైదరాబాద్ కు చెందిన మురళీకృష్ణ రూ.7లక్షలు విలువైన బంగారు పూతతో తయారు చేసిన ఆభరణాలను శనివారం బహుకరించారు.
స్వామివారి ఉత్సవమూర్తికి అలంకరించేందుకు వీలుగా రాగి రేకు పైన బంగారు పూతతో తయారు చేసిన కవచాలు, కిరీటం, కర్ణభేరి, గదా, పాదాలు, యజ్ఞోపవీతాన్ని ఆలయ ఏఈవో దేవరాజులు, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుభాస్కర్, చలపతి, కుమార్, గణేష్ లకు అందజేశారు.



